# మనం కావలెను

జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :


కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలలో స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076





# మనం కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి - మంచిర్యాల - కొమురంభీమ్

మంగళవారం | 5 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 6


# నా జీవితం ప్రజా సేవకే అంకితం

## ప్రజా ఆశీర్వాద యాత్రను ప్రారంభించిన మంత్రి



వెల్గటూర్, సెప్టెంబర్ 04(మనం న్యూస్): తన జీవితం ప్రజా సేవకే అంకితం అని, అపద వచ్చిందని తెలిస్తే ఆన్న గా అండగా ఉంటానని మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.సోమవారం మండలములోని జగదేవ్ పేట గ్రామంలో ప్రజా ఆశీర్వాద యాత్రను మంత్రి ప్రారంభించడానికి రాగా గ్రామస్థులు,ప్రజా ప్రతినిధులు మహిళలు యువత పెద్ద ఎత్తున తరలి వచ్చి బతుకమ్మ ఆటలతో, డప్పు,డోలు చప్పుల్లు, పులి వేషాలతో ఘన స్వాగతం పలికారు. ఆనంతరం గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా 28 లక్షల 71 వేల అభివృద్ధి పనులను, జగదెవ్ పేట వెల్గటూర్ గ్రామాల మధ్య నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ఎంపీ వెంకటేష్ నేత, జెడ్పీ చైర్మన్ దావ వసంత లతో కలిసి మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు.మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 300 మంది యువకులు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. జగదెవ్ పెట్, కుమ్మరిపల్లి,వెల్గటూర్ మండల కేంద్రాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర సాగగా అయా గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలని మంత్రి ప్రారంభించారు.ఈ సంధర్బంగా మంత్రి మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సేవకే జీవితాన్ని అంకితం చేశానని అపద వస్తె ప్రతి ఒక్కరి కి అండగా ఉంటానని అన్నారు. తెలంగాణా రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రతిపక్షాల ఉనికి ప్రశ్నార్ధకంగా మారిందని,ధర్మపురి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని,పల్లెల్లో మౌళిక సదుపాయాల కల్పన, పచ్చదనం,పరిశుభ్రత వెల్లివిరుస్తుందనీ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే అజెండా గా నిత్యం పనిచేస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ,అభివృద్ధి పథకాలతో మీ ముందుకు వస్తున్నామని ప్రజలు ప్రజా ఆశీర్వాద యాత్ర తో తనని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు వెంకటేష్ నేత, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, డిసిఎంఎస్ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, గాగి రెడ్డి లింగమ్మ రాజేశ్వర్ రెడ్డి, యంపిపి కూనమల్ల లక్ష్మి లింగయ్య, జడ్పీటిసి సుధారాణి రామస్వామి, ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి, జగన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పత్తిపాక వెంకటేష్, వెల్గటూర్ మండల అధ్యక్షులు రాంచందర్ గౌడ్, ఎండపల్లి పార్టీ అధ్యక్షుడు సింహాచలం మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసిలు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# గురువులు దిద్దిన గురుకులం

## 'బెల్లంపల్లి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ'

బెల్లంపల్లి, సెప్టెంబర్ 4 (మనం న్యూస్): విద్యార్థుల భవిష్యత్తుకు భరోసానిస్తూ అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు ప్రతి పాఠశాలలో ఒక్కరో ఇద్దరో ఉండడం సహజం. కానీ ఇక్కడ మాత్రం ప్రతి ఉపాధ్యాయుడు, అధ్యాపకుడు, ఉపన్యాసకుడు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులను ఉన్నత విద్యావకాశాల వైపుకు మళ్లిస్తూ గురుకులాలకే తలమానికంగా తమ పాఠశాలను నిలబెట్టారు. అదే బెల్లంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ, బెల్లంపల్లి, ప్రిన్సిపాల్ ఐనాల సైదులు సారథ్యంలో అనేక విజయాలతో ఆదర్శంగా నిలుస్తుందీ గురుకులం. బోధనలో కాలానుగుణంగా వస్తున్న మార్పులను, 21వ శతాబ్దపు సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకొని ఎప్పటికప్పుడు విద్యార్థులకు చేరువుగా గ్లోబల్ నాలెడ్జ్ ని అందిస్తూ తమకు తామే సాటిగా నిలుస్తున్నారు ఇక్కడి బోదనా సిబ్బంది. కరోనా సమయంలో ఆన్లైన్ ద్వారా నిర్విఘ్నంగా బోధనను కొనసాగించి వహ్వా అనిపించారు. కరోనా విజృంభించి ప్రపంచమే పాఠశాలలకు మూతలు వేసిన సందర్భంలో ఉపాధ్యాయులు రిస్క్ తీసుకొని కోవిడ్ ప్రోటోకాల్స్ పాటిస్తూ విద్యార్థుల ఇండ్లకు వెళ్లి బోధన నిర్విఘ్నంగా సాగేలా చేశారు. ప్రతి గ్రామంలో గడపగడపకు గురుకులం పేరుతో విద్యార్థులను కలుస్తూ వారిని చదువుకు దూరం కాకుండా వారిలో దాగిన బోదనా సామర్థ్యాన్ని వెలికితీశారు. మండలాల్లో, మేజర్ గ్రామపంచాయతీల్లో స్వేరో సర్కిల్స్ పేరుతో విద్యార్థుల చేతనే వినూత్నంగా బోధన చేయిస్తూ విద్యార్థులు సృజనాత్మక వైపుకు అడుగులు వేసేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకుని అమలు చేశారు.అటు తల్లిదండ్రులను ఇటు అధికారులను ఏకకాలంలో మెప్పించారు. మనస్సుంటే మార్గాలనేకమని నిరూపించారు. ఆన్లైన్లో విద్యార్థులకు మిగతా 6లో..

# నిరుపేద మైనార్టీలను ఆదుకునేందుకే మైనార్టీ ఆర్థిక మద్ధతు పథకం

## మైనార్టీ బంధు నిరంతర ప్రక్రియ..

## ప్రతినెల లబ్ధిదారులకు చెక్కులందిస్తాం

## మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 4 (మనం న్యూస్): నిరుపేద మైనార్టీలను ఆర్థికంగా బలోపేతం చేసి వారిని ఆదుకునేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి వంద శాతం సబ్సిడిపై ఆర్థిక మద్దతు పథకాన్ని చేపట్టారని బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ముస్లిం మైనార్టీలకు ఆర్థిక మద్ధతు పథకం కార్యక్రమం ద్వారా జిల్లా పరిధి లోని కరీంనగర్, హుజురాబాద్, చొప్పదండి, మానకొండూర్ నియోజక వర్గాలతో పాటు హుస్నాబాద్ నియోజక వర్గంలలోని 174 మంది లబ్ధిదారులకు రూపాయలు కోటి 74 లక్షల విలువ గల చెక్కులను, జిల్లా పరిధిలోని నాలుగు నియోజకవర్గాలలోని 650 మందికి కుట్టు మిషన్లను



ఆయన పంపిణీ చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలోని 119, చొప్పదండి 10, మానకొండూర్ 17, హుస్నాబాద్ 4, హుజురాబాద్ 24తో మొత్తం 174 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్షరూపాయల చొప్పున రూపాయలు కోటి 74 లక్షల విలువ గల చెక్కులను అందించినట్లు తెలిపారు. జిల్లా పరిధిలోని కరీంనగర్ నియోజకవర్గంలో 350 మందికి హుజురాబాద్, మానకొండూర్, చొప్పదండి నియోజకవర్గాలకు వంద మంది చొప్పున మొత్తం 650 మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మైనార్టీలకు ఆర్థిక మద్ధతు పథకం నిరంతర ప్రక్రియ అని, ఈ పథకం ద్వారా ప్రతి నెల అర్హులైన లబ్ధిదారులందరికి చెక్కులను అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ వస్తే నిత్యం హిందూ ముస్లింల మత ఘర్షణలు, తీవ్రమైన విద్యుత్ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని భయపెట్టె వారన్నారు. రాష్ట్ర ఆవిర్భావంతో పరిస్థితులు అందుకు భిన్నంగా మారి అభివృద్దిలో దేశంలోనే గోప్ప రాష్ట్రంగా తెలంగాణలో విరాజిల్లుతోందని, ఇక్కడ గంగ జమున నదుల్లా హిందూ ముస్లింలు సోదర భావంతో కలిసి మెలసి ఉంటూ , మత ఘర్షణలు గాని, గొడవలు, కర్ఫ్యూ, 144 సెక్షన్ అమలు గాని లేని శాంతియుత వాతావరణం తెలంగాణాలో నెలకొందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కూడా మిగతా 2లో..

# నిరుపేద మైనార్టీలను ఆదుకునేందుకే మైనార్టీ ఆర్థిక మద్ధతు పథకం



మొదటి పేజీ తరువాయి..

వేగవంతంగా జరుగుతుండడంతో అమెజాన్, గుగూల్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలు తెలంగాణకు వస్తున్నాయని తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. గతంలో కరీంనగర్ జిల్లాకు రావాలంటే భయపడేవారని, ఇక్కడ ఉద్యోగ్యానికి బదిలీపై రావడాన్ని పనిష్మెంట్ గా భావించే స్థితులు ఉండేవన్నారు. కాని ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయి అభివృద్ధితో పాటు అద్భుతమైన కేబుల్ బ్రిడ్జ్, మానెరు రివర్ ఫ్రంట్, అద్భుతమైన ఐలాండ్ ల నిర్మాణాలతో హైదరబాద్ తరువాత గొప్ప నగరంగా కరీంనగర్ నిలుస్తుందన్నారు. నిరుపేద మైనార్టీలను ఆదుకునెందుకు మైనార్టీలకు సీఎం కేసీఆర్ ఆర్థిక మద్ధతు పథకాన్ని తీసుకువచ్చారని, బీసీ లకు చేయూత కార్యక్రమంలా మైనార్టీలకు ఆర్థిక మద్దత్తు పథకాన్ని నిరంతర ప్రక్రియగా ప్రతినెల అర్హులైన లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు. పథకం కోసం దళారులను ఆశ్రయించవద్దని, ఎవరైనా ఈ పథకం కోసం లంచం ఇచ్చినట్టు, తీసుకున్నట్లు తెలిస్తే కలెక్టర్ల ద్వారా వారి నుండి తిరిగి చెక్కులను వాపస్ తీసుకుంటామని, లంచం ఇచ్చిన వారిపై, తీసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గంగుల హెచ్చరించారు. ఈ డబ్బును సద్వినియోగం చేసుకొని అర్థికంగా అభివృద్దిని సాధించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి మాట్లాడుతూ మైనార్టీ బంధు నిరంతర ప్రక్రియ అని, జిల్లాలో6వేల329 మంది మైనార్టీ బంధు కోసం దరఖాస్తు చేసుకోగా, 174 మంది లబ్ధిదారులకు మొదటి విడత చెక్కులను అందించినట్లు, మిగిలిన వారికి త్వరలో అందించనున్నట్లు తెలిపారు. నిరుపేద ముస్లిం మైనార్టీల ఆర్థిక అభివృద్ధి కోసం బ్యాంకు లింకేజీ లేకుండా లక్ష రూపాయలను అందించడం జరుగుతుందని, లబ్ధిదారులు ఈ డబ్బులను సరిగా వినియోగించుకొని ఆదాయాన్ని పెంపొందించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ షుకూర్, హజ్ కమిటీ మెంబర్ ఇర్ఫాన్, సుడా డైరెక్టర్ యూసుఫ్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎసిపి గారూ.. మీ పోలీసుల బారి నుంచి నన్ను రక్షించండి

### : ఎల్ఐసి ఉద్యోగి సమ్మయ్య మొర




హుజురాబాద్ రూరల్, సెప్టెంబర్ 4 (మనం న్యూస్)ః అన్ని విధాలా చట్టబద్ధంగా, న్యాయంగా ఉన్న తనను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ, ఆస్తి నష్టం కలిగించిన జమ్మికుంట పోలీసుల నుంచి తనను రక్షించాలని ఎల్ఐసి ఎబిఎం బొడికల సమ్మయ్య ఎసిపికి విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్ఐసిలో ఉద్యోగం చేస్తున్న తనపై పోలీసులు అక్రమంగా కేసులు పెట్టారని, తన ఆస్తికి సంబంధించిన పిల్లర్లను కూల్చివేయించారని ఆరోపించారు. తనకు కోర్టు ద్వారా ఇన్‌జంక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ నిందితుల తరపున పోలీసులు వత్తాసు పలుకుతూ తనకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. ఘటనా పరిస్థితులను విచారించి, తనకు జమ్మికుంట పోలీసుల నుండి రక్షణ కల్పిస్తూ న్యాయం చేయాలని సమ్మయ్య విజ్ఞప్తి చేశారు.

# మంచిర్యాలలో బిఆర్ఎస్‌కు భారీ షాక్

**- ముఖ్య నేతల మూకుమ్మడి రాజీనామాలు.**

**- నేడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం**



మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 4 (మనం న్యూస్)ః మంచిర్యాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తలిగింది. ఆ పార్టీకి చెందిన దాదాపు వంద మందికి పైగా ముఖ్య నేతలు రాజీనామా చేశారు. వీరితోపాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వీరంతా ప్రేమ్ సాగర్ నేతృత్వంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత బట్టి విక్రమార్క సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఈ సందర్భగా మంచిర్యాల నుండి 200 వాహనాలతో ర్యాలీగా తరలి వెళ్లనున్నారు. గత కొద్ది రోజులుగా మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు, ఆయన తనయుడు ఒంటెద్దు పోకడలతో విసుగుచెంది పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంచిర్యాల పట్టణంలో ఎలాంటి అభివృద్ధి లేదని వారు ఆరోపించారు. కమిషన్లు తీసుకోవడం తప్ప పెద్దగా పట్టణానికి ఒరుగబెట్టింది ఏమీ లేదని మండి పడ్డారు. పార్టీని ననమ్ముకున్న నాయకులకు ఎలాంటి పదవులు కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంచిర్యాల పట్టణంలోని నడిబొడ్డున ప్రమాదాలకు కారణం అవుతున్న పొంటేన్లు ఎందుకు నిర్మించారో అర్థం కావడం లేదని విమర్శించారు. ఫౌంటెన్ లో కూడా కమిషన్ల కోసమే కావాలని ఎమ్మెల్యే పనులు ప్రారంభించారని ధ్వజమెత్తారు. పార్టీ ఆవిర్భావం నుండి పనిచేస్తున్న కార్యకర్తలకు ఎలాంటి పదవులు కూడా ఇవ్వకపోవడం ఎమ్మెల్యే, అతని తనయుడు నాయకులకు కార్యకర్తలకు ఎలాంటి విలువ ఇస్తున్నారు అర్థం చేసుకోవచ్చని రాజీనామా చేసిన నాయకులు పేర్కొంటున్నారు. మంచిర్యాల జిల్లాలో పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న సంగతి మురళి, బెల్లంకొండ మురళి, తిరుపతి, శ్రీనివాసరావు, సిరిపురం రాజేశం, రాచకొండ వెంకటేశ్వరరావు, ఆశాలత, చిలువేరు నాగేశ్వరరావులు రాజీనామా చేయడంతో ఈసారి ఎన్నికల్లో బి ఆర్ ఎస్ ఖేల్ ఖతం దుకాణం బంద్ అనే విధంగా పరిస్థితి తయారయిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. రాజీనామా చేస్తున్నారని తెలిసినప్పటికీ కూడా ఎమ్మెల్యే కానీ అతని తనయుడు కానీ స్పందించకపోవడంపై పార్టీ అధ్యక్షులు సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితా ప్రకటించిన వెంటనే మంచిర్యాల టికెట్టు బీసీలకు గానీ, ఇతరులకు గానీ ఇవ్వాలని పెద్ద ఎత్తున ఆసమ్మతి రాగం అందుకుంది. అయినప్పటికీ అధిష్టానం నుంచి కూడా ఎలాంటి స్పందన లేకపోవడంతో భవిష్యత్తు రాజకీయంతోపాటు మనుగడ అస్తిత్వం కోసం ముఖ్య నాయకులంతా పార్టీని వీడుతున్నారు. 2014 నుండి 2018 ఎన్నికల వరకు ఎమ్మెల్యే దివాకర్ రావు అదృష్టం తోనే ఎన్నికల్లో విజయం సాధించారు. 2014లో కాంగ్రెస్ టికెట్ నిరాకరించడంతో టిఆర్ఎస్ పార్టీలో చేరి విజయం సాధించారు. 2018 ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే అరవింద్ రెడ్డి టికెట్ ఆశించినప్పటికీ అతనికి టిక్కెట్ నిరాకరించడంతో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు అరవింద రెడ్డి దివాకర్ రావు మద్దతిచ్చి ఆయన గెలుపులో కీలక పాత్ర పోషించారు. మంచిర్యాలలోప్రస్తుత రాజకీయ పరిణామాలు అన్ని బిఆర్ఎస్ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయనే అభిప్రాయాలున్నాయి. ఈ రాజీనామాలు మంచిర్యాల కే పరిమితం కాలేదని. హాజీపూర్, దండేపల్లి, నస్పూర్ ల నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు కూడా రాజీనామాలు ప్రకటిస్తున్నారని, గత ఎన్నికల్లోనే కేవలం 4వేల500 ఓట్లతో గట్టెక్కిన దివాకర్ రావుకు ఈసారి ముఖ్య నాయకుల రాజీనామాలు గడ్డు పరిస్థితిని తీసుకురానున్నాయనే అభిప్రాయాలున్నాయి. అంతేకాకుండా జిల్లా కేంద్రంలో బీసీ రాజ్యాధికార వేదిక తో పాటు ఇతర సంఘాలన్నీ ఒక వేదికగా ఏర్పడ్డాయి. బిఆర్ఎస్ పార్టీ ఓటమి లక్ష్యంగా పనిచేయనున్నట్లు కార్యాచరణ ప్రకటించాయి. ఏడు పదుల వయసు ఉన్న ఎమ్మెల్యే దివాకర్ రావుకు ఈసారి టికెట్ ఇవ్వడంపై మాజీ ఎమ్మెల్యే అరవింద్ రెడ్డి సైతం గట్టిగా వ్యతిరేకించడంతోపాటు తనకు కాకుండా బీసీలకు టికెట్ కేటాయిస్తే గెలిపించి తీరుతామని ప్రకటించారు. రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి కొద్దిపాటి ఓట్లతో ఓడిపోయిన సీనియర్ నాయకుడు ప్రేమ్ సాగర్ రావు బి ఆర్ ఎస్ అసమ్మతి వాదులు అందర్నీ అక్కున చేర్చుకుంటున్నారు. తప్పకుండా ప్రేమ్ సాగర్ రావు విజయం ఖాయమని కూడా తెలుస్తుంది. ప్రేమ్ సాగర్ రావు గతంలో కంటే ప్రస్తుతం భిన్నంగా తన రాజకీయ పరిపక్వతను చతురతను ప్రదర్శిస్తున్నారు. ఒక మెట్టు దిగి మరి ఈసారి జరిగే సార్వత్రిక ఎన్నికలు తనని గెలిపించాలని అన్ని వర్గాల ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఏది ఏమైనా ఈసారి మంచిర్యాల జిల్లాలో కాంగ్రెస్ గెలుపుకి అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. దివాకర్ రావు పై ఉన్న వ్యతిరేకతతో నియోజకవర్గంలో బలంగా ఉన్న సామాజిక వర్గాలు కలిసికట్టుగా ఆయన ఓటమి కోసం కృషి చేస్తున్నాయి. ప్రేమ సాగర రావు విజయంలో చేతికి స్నేహమందిస్తున్న నాయకులే కీలకపాత్ర వహిస్తున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా రాజీనామాలతో బిఆర్ఎస్ కి కష్టకాలం తప్పనట్లే అనిపిస్తుంది.

# భేటి బచావో- భేటీ పడావో నిధులను దోచుకున్నారు

**- విచారణ కోసం పిఎంఓ కార్యాలయం ఆదేశాలు జారీ చేసింది**

**- దోచుకున్న అధికారులను మంత్రి గంగుల కాపాడుతున్నారు..**

**- దోషులుగా తేలిన వారిపై చర్యలెందుకు చేపట్టలేదో..? కలెక్టర్ సమాధానమివ్వాలి**

**: బిజెపి మాజీ నగర అధ్యక్షులు బేతి మహేందర్ రెడ్డి**

కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 4 (మనం న్యూస్)ః ఆడ పిల్లల బంగారు భవిత కోసం ప్రధాని మోదీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భేటి బచావో భేటి పడావో పథకం ప్రచారం కోసం కేంద్రం ఇచ్చిన నిధులను అధికారులు అందినకాడికి దోచుకున్నారని బిజెపి మాజీ నగర అధ్యక్షుడు బేతి మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయంలో తాను ఫిర్యాదు చేయగా తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వ మహిళ శిశు సంక్షేమ శాఖకు పిఎంఓ కార్యాలయం ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బేటీ బచావో- బేటీ పడావో పథకం కింద ఆడపిల్లలను రక్షించడంతో పాటు చదివించడానికి ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 2018-19, 2019-20 సంవత్సరాల్లో 93లక్షల70వేల రూపాయల నిధులు కరీంనగర్ జిల్లాకు కేటాయించినట్లు వివరించారు. ఇందులో 71లక్షల14 వేల రూపాయలను ఖర్చు చేసినట్లు జిల్లా సంక్షేమ అధికారి శారద, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పర్వీన్ లు లెక్కల్లో చూపెట్టినట్లు తెలిపారు. ఈ లెక్కల్లో గోడల పై వాల్ పెయింటింగ్ వేసినట్లు, మొబైల్ ప్రచార వ్యాన్ ప్రతి రోజు గ్రామాల్లో తిరిగినట్టు, కరపత్రాలు ముద్రించి పంచినట్టు, పోస్టర్లు, స్టిక్కర్లు ముద్రించకున్న ముద్రించి గోడలకు అతికేసినట్టు, కళ బృందాలు ప్రోగ్రాంలు ఎలాంటివి నిర్వహించకున్నప్పటికీ నిర్వహించినట్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయనున్నా చేసినట్లు, ఆన్ లైన్ ప్రచారం కోసం యానిమేషన్ చిత్రాలు తీసినట్లు తప్పుడు నివేదికలు సమర్పించి సదరు అధికారులు నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని మహేందర్‌రెడ్డి ఆరోపించారు. ఈ విషయమై విచారణ నిర్వహించిన జిల్లా సంక్షేమ అధికారి వి.పద్మావతి ఫిబ్రవరి 15, 2022 రోజున ఇచ్చిన నివేదికను రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కమిషనర్‌కు అందిస్తూ, తప్పుడు నివేదికలు సమర్పించారని పేర్కొంటూ చర్యలు తీసుకొని దుర్వినియోగం చేసిన నిధులను రికవరీ చేయాల్సిందిగా కోరినట్లు వివరించారు. నాలుగు నెలల తర్వాత జిల్లా కలెక్టర్ ఈ ఇద్దరి అధికారులకు మే 24, 2021 రోజున షోకాజ్ నోటీసులు ఇచ్చి అందులో ఏడు రోజుల వ్యవధిలో సమాధానం ఇవ్వాలని పేర్కొన్నట్లు మహేందర్ రెడ్డి తెలిపారు. ఆడపిల్లల సొమ్ము తిని చేయని పనులు చేసినట్లు అందినకాడికి దోచిన అధికారులపై ఎలాంటి చర్యలు చేపట్టకుండా జిల్లా మంత్రి గంగుల కమలాకర్ కాపాడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా పిఎంఓకు ఇచ్చిన ఫిర్యాదులో భాగంగా కేంద్ర మహిళ, శిశు అభివృద్ధి శాఖ ఆదేశాలను పరిగణలోకి తీసుకొని భేటి బచావో భేటి పడావో నిధుల దుర్వినియోగంకు పాల్పడి ఆడపిల్లల సొమ్ము కాజేసిన 'నివేదికలో పేర్కొన్న అధికారుల' పై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసే విధంగా ఆదేశించి వారిని వెంటనే విధుల నుండి తొలగించాలని రాష్ట్ర, మహిళ, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శిని మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు జమాల్, బిజెపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి సుమన్, కామరపు నరహరి, కట్ట సాయి, నవీన్, శ్రీనివాస్, అనిల్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న

# చల్మెడ లక్ష్మీనరసింహ రావు



వేములవాడ టౌన్, సెప్టెంబర్ 4, (మనం న్యూస్): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహ రావుకుటుంబ సభ్యులతో కలసిదర్శించుకొని, గణపతి పూజ, అభిషేకం వంటి పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు చల్మెడ దంపతులకు ఆశీర్వచనం గావించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీ నరసింహ రావు మాట్లాడుతూ రాజన్న ఆశీస్సులు, ప్రజలందరి సహకారంతో వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించి, రాజన్న ఆలయంతో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్ళడంలో ముందుంటానని అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ప్రస్తుత ఎమ్మెల్యే రమేష్ బాబుల సహకారంతో ప్రణాళిక ప్రకారం మూడేళ్ళలో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు దర్శనములో భాగంగా ఆలయానికి చేరుకున్న చల్మెడకు ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ తో పాటు ఆలయ అధికారులు పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు.

## ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిని కలిసిన ఆర్ఎంపీ, పీఎంపీలు



హుజూరాబాద్ రూరల్, సెప్టెంబర్ 04( మనంన్యూస్)ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని ముఖ్యమంత్రి కేసిఆర్ హుజూరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన సందర్భాన్ని పురస్కరించుకొని విఘ్నేశ్వర ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం నాయకులు సోమవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందించి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాల వైద్యులు ఆర్ఎంపీ, పీఎంపీలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆర్ఎంపీ, పీఎంపీలకు ఎలాంటి సమస్యలున్న ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కందగట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల సదానందం, కన్నబోయిన తిరుపతి, ప్రధాన కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, కోశాధికారి కమలాసింగ్, హుజూరాబాద్ డివిజన్ జనరల్ సెక్రటరీ కొక్కుల రవీందర్. రామరాజు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రిన్సిపాల్‌గా గౌతమ్ కుమార్ రెడ్డి



లక్సెట్టిపేట్,సెప్టెంబర్ 4(మనం న్యూస్ ) లక్సెట్టిపేట మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల బాలుర పాఠశాలలతో పాటు కరీం నగర్ జిల్లా ఆర్ సి ఓ గౌతం కుమార్ రెడ్డి ఉత్తమ ప్రిన్సిపాల్ గా ఎంపిక య్యారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ సిబ్బందితో పాటు విద్యార్థులు ప్రిన్సిపల్ కు శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గౌతమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తూ పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థులు ప్రథమ శ్రేణిలో రావడానికి అహర్నిశలు కృషి చేస్తానని తనకు సహకరిస్తున్న ఉపాధ్యాయుల సేవలు మరువలేనివన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన కవ్వంపల్లి

తిమ్మాపూర్, సెప్టెంబర్ 4 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం విస్త ృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మన్నెంపల్లి, మల్లాపూర్, పర్లపల్లి గ్రామాల్లో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా యాదయ్య



జమ్మికుంట, సెప్టెంబర్ 4 (మనం న్యూస్): బిసి సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శిగా సుంకరి యాదయ్య, మండల మహిళా అధ్యక్షురాలిగా ఇటికాల స్వరూప, ఉపాధ్యక్షులుగా బిజిగిరి మంజుల నియమితులయ్యారు. జమ్మికుంట పట్టణంలోని ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో నూతన కమిటీని ప్రకటించారు. ఈ మేరకు బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆది మల్లేష్ ఉత్తర్వులు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చుక్కల గంగాభవాని, వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, బిసి సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు, నర్సింగోజు శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



హుజరాబాద్‌రూరల్,సెప్టెంబర్04 (మనం న్యూస్): వర్షాకాలం సమయంలో పిల్లలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మధు అన్నారు. సోమవారం హుజరాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు .ఈ శిబిరంలో బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో వచ్చే వ్యాధులు డెంగ్యూ మలేరియా సోకకుండా తీసుకోవలసిన వివరించారు. బాలికల వ్యక్తిగత పరిశుభ్రత గురించి బాలికలకు హెల్త్ ఎడ్యుకేటర్ రేష్మ అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మీనాక్షి వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో పోషన్ అభియాన్



హుజురాబాద్ రూరల్, సెప్టెంబర్04 (మనం న్యూస్): హుజురాబాద్ పురపాలక సంఘం పరిధిలోని కొత్తపల్లి మూడవ అంగన్వాడి సెంటర్‌లో సోమవారం పోషన్‌అభియాన్ సందర్భంగా పోషకాహార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ తిరుమల హాజరై తల్లులకు పోషకాహారం, తల్లిపాల ప్రాముఖ్యతను వివరించి సమగ్రంగా అవగాహన కల్పించారు. అనంతరం పౌష్టికాహారాన్ని గర్భిణులకు బాలింతలకు తల్లులకు పంపిణీ చేశారు. ప్రతి మహిళ పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని అలాంటప్పుడే తల్లి బిడ్డలు క్షేమంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెంటర్ టీచర్ సౌజన్య తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# రజక సంఘం మండల అధ్యక్షునిగా తిరుపతి

శంకరపట్నం, సెప్టెంబర్ 4 (మండలం న్యూస్): శంకరపట్నం మండల రజక సంఘం అధ్యక్షులుగా తాడిచెర్ల తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం సంఘం గౌరవ అధ్యక్షులు దండు కొమురయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మండల రజక సంఘం నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా కొత్తగట్టు గ్రామానికి చెందిన తాడిచెర్ల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా కేశవపట్నం గ్రామానికి చెందిన కల్లేపల్లి క్రాంతి కుమార్, ఉపాధ్యక్షులుగా కేశపట్నం గ్రామానికి చెందిన కల్లేపల్లి కిరణ్, కరీంపేట్‌కు చెందిన రాసమల్ల ఎల్లయ్య, గౌరవ అధ్యక్షులుగా కేశవపట్నంకు చెందిన కల్లేపల్లి రాజయ్య, మొలంగూర్ గ్రామానికి చెందిన దండు కొమురయ్య, సలహాదారులుగా దండు సమ్మయ్య, కోశాధికారిగా రాస మల్ల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా కన్నాపూర్ గ్రామానికి చెందిన నాంపల్లి వెంకటేష్, మొలంగూర్‌కు చెందిన నేరెళ్ల సంతోష్, కన్నాపూర్‌కు చెందిన రాసమల్ల అనిల్, సహాయ కార్యదర్శిగా తాడికల్ గ్రామానికి చెందిన పాండ్రాల శ్రీనివాస్, రాజాపూర్ గ్రామానికి చెందిన చిర్ర సంపత్,



ఎరడ పల్లి గ్రామానికి చెందిన తాడిచెర్ల శ్రీనివాస్‌తో పాటు మరి కొంతమందిని నియమించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గం రజక సంఘం ఇన్చార్జి నాంపల్లి శంకరయ్య, సంఘం నాయకులు, వెంకటేష్, శ్రీనివాసు, సదానందం, వివిధ గ్రామాల రజక కులస్తులు పాల్గొన్నారు.

## బిజిగిర్ షరీఫ్ దర్గాను దర్శించుకున్న ఈటెల



జమ్మికుంట,సెప్టెంబర్04(మనం న్యూస్) : జమ్మికుంట మండల పరిధిలోని,బిజిగిర్ షరీఫ్ హజ్రత్ సయ్యద్ ఇంకేషాప్అలీ దర్గాను సోమవారం, హుజరాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ దర్గాను దర్శించుకున్నారు.మత గురువు, మౌలానా యాసీన్ ప్రత్యేక ప్రార్థనలు చేసి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు, ఈటల రాజేందర్ కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌపిక్ హుస్సేన్,దర్గా కమిటీ కోశాధికారి మొహమ్మద్ మహమూద్, సభ్యులు అహమ్మద్, లతీఫ్, హుస్సేన్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి అఖిరా హాస్పిటల్ లో ఉచిత మెదడు, వెన్నుముక ఆపరేషన్లు

### - అఖిరా హాస్పిటల్, ఆంకం భరత్

కరీంనగర్ ,సెప్టెంబర్ 04( మనంన్యూస్)అఖిరా హాస్పిటల్ 6 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పేద నిరుపేద ప్రజలకు నేటి నుండి ఉచిత మెదడు, వెన్నుముక ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు అఖిరా హాస్పిటల్ చీఫ్ ఇంచార్జ్ ఆంకం భరత్ తెలిపారు. సోమవారం నగరంలోని అఖిరా హాస్పిటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తల, మెడ, వెన్నుముక నొప్పులు, డిస్క్ సమస్యలతో బాధపడుతున్న పేద నిరుపేద కుటుంబాల వారికి ఉచితంగా మెదడు, వెన్నుముక ఆపరేషన్లు ప్రముఖ న్యూరో సర్జన్ (మెదడు, వెన్నుముక) వైద్యులు డా.డి.రాజశేఖర్ అపరేషన్లు చేయనున్నట్లు చెప్పారు. నేటి నుంచి సెప్టెంబర్ 15 వ తేది వరకు ఆపరేషన్లు ఉచితంగా చేస్తామని తెలిపారు. ఈ నదవాకాశాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 6 సంవత్సరాలుగా కార్పొరేట్ స్థాయి అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. నాణ్యమైన వైద్యం అదించడంలో అఖిరా హాస్పిటల్ ముందంజలో ఊొదన్నారు. నిరేపేదంతో వెన్నుముక, మెదడు సంబంధిత వ్యాధులకు అపరేషన్లు చేయించుకోలేని వారికి ఇది మంచి సదవకాశమని ఉచిత ఆపరేషన్లు సేవలను సద్వినియోగం చేసుకోని

జీవితాన్ని ఆనందంగా గడపాలన్నారు. మరిన్ని వివరాలకు 9959545555 ను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంచిర్యాల టౌన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పుదరి తిరుపతి



మంచిర్యాల, 04, సెప్టెంబర్ : ( మనం న్యూస్ ) మంచిర్యాల టౌన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పుదరి తిరుపతి ఎన్నికయ్యారు. ఈమేరకు మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నియామకపు పత్రాన్ని అందజేశారు.మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా తనను నమ్మి రెండవసారి నన్నునియమించిన డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ కు, మాజీఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావుకు ఈ సందర్బంగా పుదరి తిరుపతి కృతజ్ఞతలుతెలిపారు. కాంగ్రెస్ పార్టీని, ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే గా గెలిపించి అధికారంలోకి తేవడానికి మరింతగా తాను కష్టపడతానని,వారు తన మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. మంచిర్యాల,నస్పూర్, హజిపుర్ కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ కర్యకర్తలకు, మహిళ లకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# అన్ని ఏరియాల్లో లక్ష్యం మేరకు ఉత్పత్తి సాదించాలి

## సింగరేణి సి. ఎం. డి. శ్రీధర్ ఆదేశం




మంచిర్యాల,04, సెప్టెంబర్ (మనం న్యూస్): రోజుకు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.05 లక్షల టన్నుల బొగ్గు రవాణాచేయాలని సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్. శ్రీధర్ ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో అన్ని ఏరియాల జీఎంల సమీక్ష సమావేశంలో మాట్లాడారు.పెరుగుతున్న రాష్ట్ర విద్యుత్ అవసరాలకు తగినంత బొగ్గు నివ్వటం మనందరి బాధ్యత అని,ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 720 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాల్సిందేనని,మొదటి ఐదు నెలల కాలంలో ఐదు ఏరియాల పనితీరు చాలా బాగుందని మిగిలిన ఏరియాలు కూడా పుంజుకోవాలని సూచనలు చేశారు.రాష్ట్ర విద్యుత్ అవసరాలు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో నిర్దేశించినబొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించటం ఒక బృహత్తర బాధ్యతగా భావించాలని,వచ్చే మార్చి చివరి కల్లా 720 లక్షల టన్నుల ఉత్పత్తి ని సాధించి థర్మల్‌విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీఆదేశించారు.గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది మొదటి ఐదు నెలల కాలంలో మెరుగైన బొగ్గు ఉత్పత్తి సాధించి, రవాణా సాధించి నిర్దేశిత లక్ష్యసాధన దిశగాముందు కెళ్తుండటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రానున్న ఏడు నెలల కాలంలో ప్రతి ఏరియాలో వారికి ఇచ్చిన ఉత్పత్తి లక్ష్యాలనుసాధించా లన్నారు. మొత్తం 12 ఏరియాల్లో కొత్తగూడెం, మణుగూరు, రామగుండం-1,రామగుండం-2, రామగుండం-3 ఏరియాల పనితీరు బాగుందని ఆయన ప్రశంసించారు. అలాగేఇతర ఏరియాలు కూడా లక్ష్యాల మేర ఉత్పత్తి సాధించాలని, కొన్ని గనుల్లో మరింత ఉత్పత్తికి అవకాశం ఉన్నందున దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అన్ని ఏరియాలలో ఓవర్ బర్డెన్ కు సంబంధించిన కాంట్రాక్ట్ లను ఖరారు చేయడంజరిగిందని, కాంట్రాక్టర్ల నుండి లక్ష్యాల మేర ఓబీ తొలగింపుకు ఏరియాలోజనరల్ మేనేజర్లు మరింత శ్రద్ధ వహించాలన్నారు. సెప్టెంబరు నెలలో రోజుకు 2లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.05 లక్షల టన్నులకు తగ్గకుండా బొగ్గు రవాణా చేయాలని ఆదేశించారు. అలాగే 14.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించడానికి వీలుగా ఓబీ కాంట్రాక్టర్లతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ ఓబీ లక్ష్యాలపై ప్రణాళిక బద్ధంగా ముందుకుపోవాలన్నారు. ప్రస్తుతం అడపా దడపా వర్షాల వల్ల ఉత్పత్తికి కొంత ఆటకకలుగుతున్నదని అయినా గనుల్లో నిలిచి ఉన్న నీటిని ఎప్పటికప్పుడుతొలగిస్తూ ఉత్పత్తికి విఘాతం కలుగకుండా చూడాలన్నారు సింగరేణి ఉద్యోగులకు నెల రోజుల్లో 1726 కోట్ల రూపాయల వేజ్ బోర్డుఎరియర్స్, ఆ వెంటనే లాభాల వాటా రూ.700 కోట్లు, దీపావళి బోనస్ మరో 300 కోట్ల రూపాయలు చెల్లించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రకటించారు.మొత్తం మీద దాదాపు 2800 కోట్ల రూపాయల వరకు చెల్లింపులు చేయనున్నామని,సగటున ఒక్కో కార్మికుడికి సుమారు రూ.6.5 లక్షల వరకు వస్తాయని వివరించారు. రానున్న రోజుల్లోనూ ఐక్యంగా రక్షణతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలుసాధించేలా ఉద్యోగులను చైతన్య పరచాలని, ఒకేసారిగా పెద్ద మొత్తంలో లభించేకష్టార్జిత సొమ్మును పొదుపుగా ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డైరెక్టర్లు ఎన్.బలరామ్ (పర్సనల్, ఫైనాన్స్), డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం) ఎన్.వి.కె. శ్రీనివాస్ (ఆపరేషన్స్), జి.వెంకటేశ్వర్ రెడ్డి (పి అండ్ పి), అడ్వైజర్లు డి.ఎన్.ప్రసాద్(మైనింగ్), సురేంద్ర పాండే (ఫారెస్ట్రీ), ఈడీ(కోల్ మూమెంట్) జె.అల్విన్, జీఎం(కోఆర్డినేషన్) ఎం.సురేష్, జీఎం(సీపీపీ) జక్కం రమేష్, జీఎం(ఎంపీ) మల్లెల సుబ్బారావు, జీఎం(మార్కెటింగ్) జి.దేవేందర్, జీఎం(సీఎంసీ) మోహన్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.



## ఏన్‌సీసీ యూనిట్ కోసం హోంమంత్రిని కలిసిన ప్రిన్సిపాల్

లక్షెట్టిపేట్,సెప్టెంబర్ 04(మనం న్యూస్ ): నేషనల్ క్యాడట్ కారప్స్ (ఎన్ సీ సీ ) ని పట్టణంలోని ఆదర్శ మోడల్ కాలేజీకి కేటాయించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓఝా సోమవారం రాష్ట్ర హోం మంత్రి మహేమూద్ అలీని హైదరాబాద్ లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూవిద్యార్థుల ఉజ్వల భవిష్యత్, క్రమశిక్షణ, దేశ సమగ్రత,స్వార్థ రహిత సేవ దృక్పథం అలవర్చడానికి ఏన్ సీ సీ అనేది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, తమ కాలేజ్ కి ఏన్ సీ సీ యూనిట్ మంజూరు చేయాలని హోం మంత్రిని కోరినట్లు వివరించారు. ఇప్పటికే రూసా నిధులతో కాలేజీ లో అన్ని రకాల సదుపాయాలు విద్యార్థులకు అందుబాటులో ఉండగా, కాలేజ్ లోని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిద్దిడడానికి ఏన్ సీ సీ ఉపయోగపడుతుందని, వివిధ ఉద్యోగ నియామక సమయాల్లో ఏన్ సీ సీ ద్వారా ఈ కళాశాలలో చదివిన విద్యార్థులకు రిజర్వేషన్ పాయింట్స్ లభించే అవకాశాలు కూడా అందుతాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కాగా, హోం మంత్రి ఏన్ సీ సీ యూనిట్ ను త్వరలోనే మంజూరు చేయనున్నట్లు హామీ ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి




లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 04(మనం న్యూస్ ) తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు, ఏఐటియుసి) సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఐసిడిఎస్ సీడీపీఓ కార్యాలయంలోని అధికారికి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 70 వేల మంది అంగన్వాడి ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. వీరంతా మహిళలు బడుగు, బలహీన వర్గాల చెందినవారే ఎక్కువమంది ఉన్నారన్నారు. గత 45 సంవత్సరాలు పైగా ఐసిడిఎస్ లో పనిచేస్తూ సేవలందిస్తున్నారన్నారు. వీరికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, పిఎఫ్ మరియు ఉద్యోగ భద్రత,ప్రమాద భీమా సౌకర్యాలేవి రాష్ట్ర ప్రభుత్వం కల్పించలేదన్నారు.అర్హులైనటువంటి ఆయాలను టీచర్లుగా ప్రమోట్ చేయాలన్నారు.అద్దె భవనాలకు సొంత భవనాలు వెంటనే నిర్మించాలి.2017 నుండి పెండింగ్లో ఉన్న టిఎ,డిఏలు వెంటనే చెల్లించాలన్నారు. ఎన్.హెచ్. టిఎస్ యాప్ ను రద్దుచేసి పోషణ్ ట్రాకర్ యాప్ ద్వారా మాత్రమే పనులు చేస్తున్నారన్నారు. దీనివలన అంగన్వాడి ఉద్యోగులు నష్టపోతున్నారన్నారు. ఆగస్టు 18 న తెలంగాణ రాష్ట్ర ఐసిడిఎస్ మంత్రి, అంగన్వాడీ కమీషనర్, అంగన్వాడి ఉద్యోగ సంఘాలతో జాయింట్ మీటింగ్ జరిగిందన్నారు. ఆ మీటింగ్ లో కొన్ని డిమాండ్లు పరిష్కారం చేస్తానని మంత్రి హామీ ఇచ్చిన దానికి భిన్నంగా అతి తక్కువగా రిటర్మెంట్ బెనిఫిట్స్, వయోపరిమితిని పెంచడం జరిగిందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అంగన్వాడి ఉద్యోగుల సమస్యలకు పరిష్కారాన్ని చూపాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 11 నుంచి అంగన్వాడి సెంటర్లన్నీ పూర్తి సమ్మెలోకి వెళ్తామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నస్రీన్ బేగం, లక్ష్మి సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షురాలు, సరస్వతి, కృప జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎఐటియుసి, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం

## మండల, పట్టణ అధ్యక్షుల నూతన నియామకం

పెద్దపల్లి, సెప్టెంబర్-04(మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్‌లో సోమవారం పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశంలో పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ మండలాధ్యక్షులను, పట్టణాధ్యక్షులను నూతనంగా నియామకం చేశారు.

పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీని బలోపేతం చేసేందుకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి, మం థని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు సూచనల మేరకు కాంగ్రెస్‌పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుల సమక్షంలో పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ మండల అధ్యక్షులను నియమించడం జరిగింది. ఎలిగేడు మండలా ధ్యక్షుడు సామా రాజేశ్వరరెడ్డి, జూలపల్లి మండలాధ్యక్షుడు బొజ్జ శ్రీనివాస్, సుల్తానాబాద్ మండలాధ్యక్షుడు చిలుక సతీష్, పెద్దపల్లి మండలాధ్యక్షుడు కడార్ల శ్రీనివాస్, ఓదెల మండలాధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్‌రెడ్డి,



కాల్వశ్రీరాంపూర్ మండలాధ్యక్షుడు గాజవేన సదయ్యయాదవ్, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు వేగోలపు అబ్బయ్యగౌడ్, పెద్దపల్లి పట్టణాధ్యక్షులుగా భూషణవేన సురేష్‌గౌడ్‌ను నియామకం చేశారు. ఈనియమకాలకు సహకరించిన వారందరికి దన్యవాధాలు తెలిపారు.



# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్



పెద్దపల్లి, సెప్టెంబర్-04(మనం ప్రతినిధి): ప్రజావాణి దరఖాస్తులను అధికారుల సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మా ట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరిం చాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# స్వర్ణకార హక్కుల సాధనకై ఒక్కరోజు దీక్ష

## స్వర్ణకారులకు సంపూర్ణ మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు విజయరమణారావు

పెద్దపల్లి, సెప్టెంబర్-04(మనం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న 5మెన్ రిపోర్టును యధాతదంగా అమలు చేయాలని అలాగే స్వర్ణకార వెల్ఫేర్ బోర్డులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి పట్టణంలోని స్వర్ణకారులు చేపట్టిన స్వర్ణకార హక్కుల సాధనకై ఒక్కరోజు నిరసన దీక్షకు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు సంపూర్ణ మద్దతు పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఓయంఎస్ నెం.272హోమ్ డిపార్మెంట్ తేది 23-05-2019ను పరిష్టంగా అమలు చేసి అందులో లోపాలను సమరించి స్వర్ణకారులపై జరుగు తున్న పోలీసుల వేధింపులను అరికట్టాలని అన్నారు. కార్పొరేట్ జ్యూవెల్లరీస్ షాఫ్‌లో పుస్తెలు, మట్టెలు అమ్మకుండా ప్రభుత్వం జీఓ తీసుకరావాలని హిం దూ వివాహ సంప్రదాయంలో అతి ప్రాముఖ్యత గల పుస్తెలు, మట్టెలు, ప్రధాన ఉంగరాలు పనులను స్వర్ణకారులచే చేసే విధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్వర్ణకారులకు వృత్తిరిత్యా అకాల మరణం చెందుతే స్వర్ణకారులకు రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని కోరారు. ఇతర కులవృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ భీమా సౌకర్యం స్వర్ణకారు



లకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపారు. స్వర్ణకారులకు కాంగ్రెస్‌పార్టీ, మీవిజ్జన్న అండగా ఉంటాడని బరోసా ఇచ్చారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ 5డిమాండ్లను నెరవేర్చేలా కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో స్వర్ణకార సంఘం నాయకులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ రోజుకు చేరిన ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మె




మంచిర్యాల, సెప్టెంబర్ 4 (మనం న్యూస్):తమను ఉద్యోగాల్లో పర్మినెంటు చేయాలని కోరుతూ ఎన్‌హెచ్‌ఎం స్కీం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె సోమవారంతో ఐదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం జిల్లా ప్రధానకార్యదర్శి దేవనబోయిన బాపు యాదవ్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాస్, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ సాగర్ రావులు సోమవారం సమ్మె శిబిరాన్ని సందర్శించి ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని చెప్పిన కెసిఆర్, తొమ్మిది ఏళ్ల పదవీ కాలం పూర్తవుతున్న ఒక్క ఉద్యోగి గురించి కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాష్ట్ర వాప్తంగా సుమారు 15వేల మంది ఉద్యోగులు 16 సంవత్సరాలు నుంచి పనిచేస్తూ చాలీచాలని వేతనాలు తీసుకుంటూ నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఎన్‌హెచ్‌ఎం స్కీం లో పనిచేస్తున్న ఉద్యోగులందరని ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని , హెల్త్ ఇన్సూరెన్స్ , ఈఎస్ఐ , పీ.ఎఫ్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు రాజు, విష్ణు,మహేష్, సుమలత, నగ్మ, రజినీ, ప్రవీణ, లావణ్య, మోహన్, రాజ్ కుమార్, మురళి, శివ, అశోక్, ధనలక్ష్మి , భాగ్యలక్ష్మి, సరిత,భారతి,కిరణ్, రాజమనిత, విజయలక్ష్మి , స్రవంతి,పద్మ, మహేందర్, రాజేశ్వరి, సురేఖ, పావని, మదు , శ్రీనివాస్, జననీ, సమత, అపర్ణ, అన్నాదేవి, పంచపుల రాజేశ్వరి, దేవరాజ్ , కాండోజి , సుగుణ మల్లేష్ , దుర్గయ్య, భీమక్క, పార్వతమ్మ , నర్సక్క తదితరులు పాల్గొన్నారు.

# 'బలగం' మొగిలయ్య, కొమురమ్మలకు సన్మానం

## సర్పంచ్ అంజయ్య ఆర్థిక సహాయం

తిమ్మాపూర్, సెప్టెంబర్ 4 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో బలగం మూవీ క్లైమాక్స్ లో పాట పాడిన మొగిలయ్య, కొమురమ్మ దంపతులను సోమవారం స్థానిక సర్పంచ్ మీసాల అంజయ్య, బేడ బుడగ జంగాల కమిటీ సభ్యులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మొగిలయ్య కొమురమ్మ దంపతులను ఘనంగా సన్మానించి వారికి పది వేల రూపాయల చెక్కును బహుమానంగా అందజేశారు. ఈ సందర్భంగా మొగులయ్య మాట్లాడుతూ బేడ బుడగ జంగాలను గుర్తించి తమకు తగిన ప్రాధాన్యత కల్పించాలని, బలగం సినిమా ద్వారా ఇంత పేరు సంపాదించినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ తమను గుర్తించి బేడ బుడగ జంగం కులాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ పిల్లల చదువుల కోసం కృషి చేయాలని, పేదలమైన తమకు డబుల్ బెడ్ రూమ్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు. తన ఆరోగ్యం బాగులేదని వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత లేక, ఆరోగ్యం సహకరించక నడవలేని స్థితిలో తన భార్య, కొడుకు సహకారంతో రావాల్సి వస్తుందన్నారు. మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఎవరైనా దాతలు ఆర్థిక సహాయం అందించాలని



ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రణీత్ రెడ్డి, వార్డు సభ్యులు తూర్పాటి అజయ్, అల్వాల సంపతి, కిన్నెర సంపతి, యూత్ ప్రెసిడెంట్ కిన్నెర అంజి, ఇనుకొండ సంపత్, ఇను కొండ నరేష్, ఓబుది శీను, ఇరునాల రమేష్, గంధం శీను, ఇనుకొండ సంపత్, టేకి అంజి, గంధం సార య్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

మనం
నిజామాబాద్
కామారెడ్డి

## యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా




బోధన్ సెప్టెంబర్ 04,(మనం న్యూస్): నేటి యువతకు వాహన డ్రైవింగ్ వచ్చినప్పటికీ డ్రైవింగ్ లైసెన్స్ పొందడంలో వెనుకబడిఉన్నారు. దీనికిమొదటి కారణంఅవగాహన లేమీ డ్రైవింగ్ వస్తే చాలు అని అనుకోవడం,ఇక రెండవది ఆర్థిక భారం.ఈ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమెర్ నియోజకవర్గంలోని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు తన స్వంత ఖర్చులతో ఉచిత టూ వీలర్,ఫోర్ వీలర్ లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ లు ఇప్పించేందుకు ఏర్పాట్లు చేశారు.బోధన్ పట్టణం,బోధన్ రూరల్ మండలం, సాలూర,రెంజల్,ఎడపల్లి మండల యువతీ యువకులు ఈ నెల 10 నుంచి 25 వరకు దరఖాస్తు చేసుకునేందుకు క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు.నవిపేట్ మండల పరిధిలోని వారికి నవిపేట్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం విరాట్ కాంప్లెక్స్ లో దరఖాస్తు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని డ్రైవింగ్ లైసెన్స్ కు దరఖాస్తు చేసుకునేవారు తమ ఆధార్ కార్డ్,10వ తరగతి సర్టిఫికెట్ లేదా బోనఫైడ్ సర్టిఫికెట్ లేదా సెల్ఫ్ డిక్లరేషన్ నోటరీ,రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని సదరు కార్యాలయాలలో సంప్రదించాలని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.ఈ అవకాశాన్ని నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

## మెదడు సంబంధిత వ్యాధి బాధితురాలికి పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ ఆర్థిక సహాయం



ఆర్మూర్, సెప్టెంబర్ 4 (మనం న్యూస్)ః మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతోన్న ఆర్మూర్ పట్టణానికి చెందిన లావణ్య,అశోక్ దంపతుల కూతురు ఐశ్వర్య చికిత్స కోసం పైడి రాకేష్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. సదరు బాధితురాలు నిజామాబాద్‌లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ పైడి సుచరిత రెడ్డి సోమవారం ఆస్పత్రికి వెళ్లి బాధితురాలిని పరామర్శించి 15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సుచరిత రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం తన తండ్రి పైడి రాకేష్ రెడ్డి నుంచి అలవాటైందన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకే రాకేష్ రెడ్డి ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు, ఎల్లవేళలా ప్రజలకు సేవలో తమ ఫౌండేషన్ ముందుకు సాగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రజావాణి'లో పలు సమస్యల దరఖాస్తులను స్వీకరించిన అడిషనల్ కలెక్టర్



మంచిర్యాల,04, సెప్టెంబర్ : ( మనం న్యూస్ ) :మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సోమవారం 'ప్రజావాణి ' కార్యక్రమం జరిగింది. అడిషనల్ రెవిన్యూ కలెక్టర్ ఎస్. మోతీ లాల్ జిల్లా అన్నిప్రాంతాలనుంచి భూములు, పెన్షన్, రైతుబంధు, తదితర సమస్యలను చెప్పుకోవడానికి వచ్చినవారి దగ్గర దరఖాస్తు లను తీసుకున్నారు. స్వయంగా వారి సమస్య లను తెలుసు కుని ఆ సమస్యకు సమబంధించిన అధికారులకు సమస్య ను పరిష్కరించాలని ఆదేశాలు అప్పటి కప్పుడే జారీ చేశారు. ఎక్కువ గాబెల్లంపల్లి, చెన్నూర్,కోటపల్లి ప్రాంతాలనుంచి వచ్చి దరఖాస్తూ రూపంలోబాధితులు తమ ఘోడు ను చెప్పుకున్నారు. ఈ ప్రజావాణి లో ఆర్. డీ. ఓ. రాములు,తహశీల్దార్లు, ఇతర అన్ని శాఖల యంత్రాంగం పాల్గొన్నారు.

ఆసరా పెన్షన్ అత్తలేదు...
. తాండూర్ నివాసి ఒడ్నాల నర్సయ్య..

76 సంవత్సరాల వయస్సు గల బెల్లంపల్లి కి సమీపంలోని తండూర్ గ్రామం రాజీవ్‌నగర్ కు చెందిన ఒడ్నాల నర్సయ్య కు గతంలో 200 రూపాయల నెల పెన్షన్ వచ్చేది.తెలంగాణా ప్రభుత్వం అచ్చిన తరువాత నుంచి తనకు ఆసరా పెన్షన్ రావడం లేదనినర్సయ్య వాపోయ్యాడు. నాకు పెన్షన్ రాకపోవడంపై ఆన్లైన్ ద్వారా కూడాదరఖాస్తు చేసినాను.. అయినా రావడం లేదని దయచేసి ఆసరా పెన్షన్ మంజూరు చెయ్యాలని ఆయన జిల్లా కలెక్టర్ ను వేడుకున్నాడు. నా భూమి బ్లాక్ ట్రాన్సక్షన్ నుంచి తొలగించి న్యాయం చేయాలి..

... యాటకారి రాజమల్లయ్య
రైతు, భీట్టూరి పల్లి, భీమిని మండలం

తనకు భీమిని మండలం, బిట్టూ రిపల్లి శివారులో రెండు సర్వే నంబర్ లలో భూమిఉన్నదని, ఒకదాంట్లో 3ఎకరాల5గుంటలు, మరొక దాంట్లో 2ఎకరాల 6గుంటలు వాటికి తెలంగాణాడిజిటల్ పాస్ బుక్కులు కూడా ఉన్నాయని రాజమల్లయ్య తెలిపాడు. ఈ భూములు తనకు తాత వారసత్వంగా సంక్రమించాయని, ఈ భూముల మీద భీమిని గ్రామీణ బ్యాంకు లోలోన్ తీసుకుని చెల్లించానని, మరల లోన్ కోసం వెళితే నా భూములు దరణి పోర్టల్ లోని ట్రాన్సక్షన్స్ స్టేటస్ లో థిస్ సర్వే నంబర్ ఈస్ బ్లాక్డ్‌పర్ ట్రాన్సక్షన్ అని చూపిస్తున్నదని వాపోయ్యాడు. దీంతో తనకు లోన్ ఇవ్వడంలేదని,
దయచేసి తన భాధను సానుభూతి తో అర్ధం చేసుకుని తన భూములను బ్లాక్‌ట్రాన్సక్షన్ లో నుంచి తొలగించి న్యాయం చేయాలని కలెక్టర్ ను వేడుకున్నాడు.

పద్మ శాలీలకు బి. సి. బంధు మరియు కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలి...
. కొలిపాక కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బెల్లంపల్లి..వెనుకబడిన కులాలకు చెందిన .పద్మశాలి కులస్తులకు బి. సి. బంధు ఇవ్వాలని,ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. బి. సి. కులస్తులకు బి.సిబంధు ఇచ్చే దాంట్లో పద్మశాలీలను చేర్చకపోవడంతో ఈ కులానికి చెందిన నిరుద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, తెలంగాణా పోరాటం లోపద్మశాలి కులస్తుల పోరాటాన్ని ప్రభుత్వం గుర్తుచేసుకుని ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కు దరఖాస్తు ఇచ్చారు.





## గురువులు దిద్దిన గురుకులం

# 'బెల్లంపల్లి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ'

మొదటి పేజీ తరువాయి..

ప్రత్యేక పాఠ్యాంశాలను రూపొందించుకొని విద్యార్థులకు జూం, గూగుల్ వంటి ఆన్లైన్ వేదికల ద్వారా పాఠాలు బోధించి విద్యార్థులకు కరోనాకాలం లో పాఠ్యాంశాల్లో వచ్చే డౌట్స్ ను దూరంచేశారు. విద్యార్థుల్లో కరోనా అనంతరం వస్తున్న మానసిక మార్పులను గమనిస్తూ వారికి స్నేహపూర్వక వాతావరణంలో చదువుకునేలా తగిన ఏర్పాట్లను గురుకులంలో కల్పించి సమగ్ర శిశు అభివృద్ధికి బాటలు వేస్తున్నారు.విద్యార్థులను సబ్జెక్టుల వారీగా వారి ఇష్టా ఇష్టాలను పరిగణలోకి తీసుకుంటూ గ్రూపులు చేస్తూ బృంద చర్చలకు ప్రాధాన్యత ఇచ్చి విద్య బోధన వినూత్నంగా చేస్తున్నారు. ఇప్పటివరకు సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ నుండి 8 మంది బోధన సిబ్బంది ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు తీసుకుని తమదైన ప్రత్యేకతను చాటారు. అదేవిధంగా గత విద్యా సంవత్సరం 10వ తరగతి గణితంలో 54 మంది 10 జిపిఏ సాధించేలా తీర్చిదిద్దిన గణిత ఉపాధ్యాయుడు వరమని ప్రమోద్ కుమార్ కు అప్పటి కలెక్టర్ హోలీ కేరి ప్రత్యేకంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందించారు. లైన్స్ క్లబ్ మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలు ఇప్పటివరకు 12 మంది ఉపాధ్యాయు లను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించాయి. ప్రిన్సిపల్ గా పని చేస్తున్న ఐనాల సైదులు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ





నుండి రాష్ట్రస్థాయిలో రెండుసార్లు ఉత్తమ ప్రిన్సిపాల్ గా అవార్డు పొందారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రులు,ప్రజాప్రతినిధులు,అధికారుల నుండి పలుసార్లు ప్రశంసలు పొందారు. బెల్లంపల్లి బాలుర గురుకులం సాధిస్తున్న విజయాలు, విద్యార్థులు జాతీయ స్థాయిప్రవేశ పరీక్షల్లో చూపిస్తున్న ప్రతిభ ఆధారంగా భారత స్వాతంత్ర స్వర్ణోత్సవాలలో భాగంగా బెస్ట్ స్కూల్ అవార్డును నాటి ముఖ్యఅతిథి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి నుండి అందుకున్నారు. అదేవిధంగా జిల్లాస్థాయిలో స్వచ్ఛ గురుకుల అవార్డును అప్పటి కలెక్టర్ భారతి హోలీ కేరి నుండి అందుకున్నారు. బెల్లంపల్లి మండలం రంగపేట గ్రామాన్ని దత్తత తీసుకుని విద్యార్థులే స్వయంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఈచ్ వన్ టీచ్ టెన్ పేరుతో 100 శాతం అక్షరాస్యత సాధించి అప్పటి జిల్లాకలెక్టర్ నుండి జిల్లా సాక్షరత అవార్డు పొందారు. అంతేకాదు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి నాలుగు సంవత్సరాల కాలంలో సుమారు 8 లక్షల రూపాయలు ప్రోత్సాహక బహుమతులుగా విద్యార్థులు పొందడం విశేషం. అవార్డులు,రివార్డులు ఈ గురుకులానికి రావడం గురువుల కమిట్మెంట్ కు తార్కాణంగా నిలిచింది. అందుకే ఇది గురువులు దిద్దిన గురుకులం అయ్యింది.